ప్రజాశక్తి
గురువారం 28 నవంబర్ 2024   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

దారులు మూసి దోబూచులు

యథేచ్ఛగా రాంగ్‌రూట్ డ్రైవింగ్ - గుంటూరులో అదుపు తప్పుతున్న ట్రాఫిక్ నియంత్రణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరులో ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. ప్రస్తుతం డొంకరోడ్డు మూడు వంతెనల వద్ద మరమ్మతులు చేపట్టడంతో ఈ మార్గం మూసివేయడంతో అరండల్‌పేట ఓవర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఉదయం, సాయంత్రం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో గమ్యస్థానం చేరుకోలేకపోతున్నారు.

గుంటూరులోని పలు కూడలి ప్రదేశాల్లో ట్రాఫిక్ పోలీసులు ఉండటం లేదు. కూడలి ప్రదేశాలను మూసివేసి ముందుకు వెళ్లి యూ టర్న్ తీసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో రాంగ్ రూట్ డ్రైవింగ్ యథేచ్ఛగా పెరిగిపోతోంది. నగరంలో దాదాపు 30 కూడలి ప్రదేశాల్లో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తామని ఒక యాడ్ ఏజెన్సీ జెండో హోర్డింగ్స్ ఏర్పాటు చేసి రూ.కోట్లతో ఆదాయం పొందుతోంది. కానీ కొన్నిచోట్లే మొక్కుబడిగా సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. కొద్ది రోజులుగా ఎక్కడా సిగ్నల్స్ పనిచేయడం లేదు. ఈ నేపథ్యంలో చాలా ప్రాంతాల్లో జంక్షన్ ప్రాంతాలను ఇనుప బారికెడ్లు పెట్టి వారు వెళ్లాల్సిన ప్రదేశానికి నాలుగు మార్గాల కూడలి కాకుండా రెండు మార్గల కూడలి వద్ద యూ టర్న్ తీసుకుని సంబంధిత జంక్షన్ నుంచి కుడివైపునకు వెళ్లేలా ఏర్పాటు చేశారు. జంక్షన్ మూసివేతతో నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లకుండా అక్కడికక్కడే ముందుగానే రాంగ్ రూట్‌లో

విద్యానగర్ వద్ద బారికేడ్లు

వెళ్లిపోతున్నారు. దీంతో సిటీ బస్సులు, ఆటోల కోసం వేచి ఉండే వారు బస్సుల కోసం కుడి వైపు చూస్తుండగా వెడమ వైపు నుంచి రాంగ్ రూట్‌లో వచ్చి వీరిని ఢీకొనడం, లేదా సడన్ బ్రేకులు వేసి కొంత మంది గొడవలు పడుతున్నారు. పలు వ్యాపార కూడలి వద్ద వ్యాపార సంస్థలకు ఇబ్బంది లేకుండా జంక్షన్లు మూసి వేసి ప్రజలను ఇబ్బంది పెడతున్నారనే విమర్శలు ఉన్నాయి.

విద్యానగర్ నుంచి జెకెసి కళాశాలకు వెళ్లే మార్గంలో జంక్షన్ మూసివేశారు. దీంతో వాహనదారులు గుజ్జనగుండ్ల జంక్షన్ నుంచి తిరిగి రావాల్సి వస్తుందని మధ్యలోనే కుడి వైపునకు వెళ్లి

▶ 2లో

స్పీడ్ బ్రేకర్లు వేయిస్తాం : సిఐ సింగయ్య

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలో వాహనాల వేగానికి కళ్లెం వేయడానికి చర్యలు తీసుకుంటున్నామని సిఐ సింగయ్య తెలిపారు. రింగ్ రోడ్డు, లక్ష్మీపురం రోడ్డు ప్రాంతాల్లో బైక్‌లను అధిక వేగంగా నడపటం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల నివారణకు రింగ్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుపై బుధవారం నగరపాలక సంస్థ అధికారులతో కలిసి స్థలాలను పరిశీలించారు. గుజ్జనగుండ్ల కూడలి - కొరిటపాడు - గుజ్జనగుండ్ల కూడలి వరకు ఒక్కొక్క మార్గంలో ఐదు చోట్ల, రెండు మార్గాల్లో 10 స్పీడ్ బ్రేకర్లు అవసరమని గుర్తించారు. రెండు, మూడు రోజుల్లో బ్రేకర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

మంత్రి నాదెండ్ల మనోహర్‌కు సమస్యలు వివరిస్తున్న ఎం.హరిబాబు తదితరులు

తేమశాతం 25 ఉన్నా ధాన్యం కొంటాం

- 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ
- సమస్యలను విన్నవించిన కౌలురైతు సంఘం నాయకులతో మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతుల ఇబ్బందులపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు కౌలురైతు సంఘం నాయకులు విన్నవించారు. మండలంలోని చిర్రావూరులో రైతులను కలవడానికి మంత్రి బుధవారం రాగా ఆయన్ను కౌలురైతు సంఘం నాయకులు కలిసి పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ రైతు వద్ద ధాన్యం మొత్తాన్ని కొంటామని, కొనుగోలు చేసిన 48 గంటల్లో నగదును రైతు ఖాతాలో జమ చేస్తామనే ప్రభుత్వ ప్రకటన ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గోనె సంచులు ఉండడం లేదని, రైతు సేవా కేంద్రాల్లో తేమ శాతాన్ని నిర్ధారించి ధరను నిర్ణయించాలనేదీ అమలు కావడం లేన్నారు. ప్రతి గ్రామంలో కాటా వేసి సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని మిల్లుకు తరలించడం లేదని, పరిమితి ప్రకారం 5,6 వాహనాలు మాత్రమే మిల్లుల వద్దకు వెళుతున్నాయని, దీంతో రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపైన, పొలాల్లో ఉంచాల్సి వస్తోందని వివరించారు. నిల్వ

▶ 2లో

విద్యుత్ ఎఇపై అట్రాసిటీ కేసు

ప్రజాశక్తి - నకరికల్లు

కులం పేరుతో దూషించారనే ఫిర్యాదుపై నకరికల్లు విద్యుత్ ఎఇపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ బుధవారం తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. గతనెల 3వ తేదీన నకరికల్లు ఎస్సీ కాలనీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా చింతపల్లి రాజు ఇంటిలో విద్యుత్ పరికరాలు దగ్ధమయ్యాయి. దీనిపై సబ్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు రాజు వెళ్లగా ఎఇ నాగసురేష్ దురుసుగా మాట్లాడారని, విద్యుత్‌ను ఉచితంగా వాడుకుంటున్నది కాకుండా మళ్లీ ఇదొకటా.. అంటూ దుర్భాషలాడి కులం పేరుతో దూషించారని రాజు గతనెల 7న కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణకు విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అయితే వారు విచాణేమీ చేయకుండానే ముగించడంతో బాధితుడు గతనెల 28న కలెక్టర్ గ్రీవెన్స్‌లో మరోసారి ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టగా రాజు తండ్రి సంతకాన్ని విద్యుత్ శాఖాధికారులు ఫోర్జరీ చేసి ఫిర్యాదును ముగించినట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది. దీంతో ఎఇని కలెక్టర్ సస్పెండ్ చేశారు. అనంతరం రాజీ కోసం ఎఇ బెదిరిస్తున్నాడని, తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదుదారుడు ఎస్పీ గ్రీవెన్స్‌లో ఈనెల 18న ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎఇపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అట్రాసిటీ కేసుల్లో కుల ధ్రువపత్రాలు వెంటనే ఇవ్వండి

విజిలెన్స్ - మానిటరింగ్ కమిటీ సమావేశంలో రెవెన్యూ అధికారులకు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితుల కుల ధ్రువపత్రాలను వెంటనే అందించి కేసుల పరిష్కారానికి కృషి చేయాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లా విజిలెన్స్ - మానిటరింగ్ కమిటీ సమావేశం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ సభ్యుల కోరిక మేరకు ప్రతినెలా నాలుగో శనివారం కలెక్టరేట్‌లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తామన్నారు. కమిటీ సభ్యుల ఉచిత బస్ పాస్, ఇళ్ల స్థలాల డిమాండును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అదే సమయంలో అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూసే బాధ్యత సైతం కమిటీ సభ్యులపై ఉంటుందని గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ఎస్సీ, ఎస్టీల సమస్యలను తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అట్రాసిటీ కేసుల పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరె, డీఆర్వో మురళి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఓబుల నాయుడు పాల్గొన్నారు.

రేపు కొమ్మారెడ్డి కేశవరెడ్డి సాహితీ పురస్కార ఉత్సవం

ప్రముఖ రచయిత్రి ఓల్గాకు పురస్కారం - 8 లో

భారత జట్టుకు పల్నాడు వాసి వైద్యం

బాస్కెట్‌బాల్ టీమ్‌కు వైద్యునిగా ఈశ్వర్‌తేజ నియామకం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇంటర్నేషనల్ బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ (ఎఫ్ఐబిఎ) నిర్వహించే పోటీల్లో పాల్గొనే భారత జట్టుకు వైద్యునిగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణానికి చెందిన డాక్టర్ కొల్లి ఈశ్వర్‌తేజ నియమితులయ్యారు. ఆసియా కప్ క్వాలిఫైయర్స్‌లో పాల్గొనే భారత బాస్కెట్‌బాల్ జట్టుకు అధికారిక టీమ్ డాక్టర్‌గా కొల్లి ఈశ్వర్‌తేజ వ్యవహరించనున్నారు. చెన్నయ్‌లోని సివిత మెడికల్ కాలేజీలో పీజీ చేసిన ఈశ్వర్‌తేజ ప్రస్తుతం స్పోర్ట్ మెడిసిన్‌లో ఎమ్‌డి చేస్తున్నారు. పీజీలోనే అత్యుత్తమ ప్రతిభ చూపిన ఆయన గంతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు క్రీడా జట్లకూ వైద్యునిగా వ్యవహరించారు. డాక్టర్ ఈశ్వర్‌తేజ తండ్రి నరసరావుపేటలో కృష్ణ చైతన్య విద్యా సంస్థలు స్థాపించి నిర్వహిస్తున్నారు. పల్నాడు ప్రాంతానికి చెందిన వైద్యులు భారత జట్టుకు వైద్యునిగా ఎంపికవడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తండ్రి కొల్లి బ్రహ్మయ్యతో డాక్టర్ ఈశ్వర్ తేజ

బాస్కెట్‌బాల్ భారత జట్టు క్రీడాకారులతో డాక్టర్ ఈశ్వర్ తేజ (ఎడమ నుండి 3 వ్యక్తి)

పరిశ్రమల స్థాపనతో ఉద్యోగాలు ఇప్పిస్తాం

దేగల ప్రభాకర్ అభినందన సభలో మంత్రి సవిత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి ఉద్యోగాలు అవకాశాలు పెంచేందుకు సిఎం చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ పదవీ బాధ్యతల స్వీకరణ సభలో బుధవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు స్థానిక సిద్ధార్థ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పార్టీకోసం నిలిచి, అవిశ్రాంతంగా పోరాడిన దేగల ప్రభాకర్‌ను ఎపిఐడిసి చైర్మన్‌గా నియమించి ముఖ్యమంత్రి చంద్రబాబు తగిన గౌరవాన్ని కల్పించారని అన్నారు. ప్రభాకర్‌ను కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అంతకు ముందు నాజ్‌సెంటర్ నుంచి ర్యాలీగా విద్యానగర్‌కు చేరుకున్న ప్రభాకర్‌ను పలువురు ఎమ్మెల్యేలు అభినందించారు. ప్రభాకర్ మాట్లాడుతూ కష్ట పడేవారికి తగిన గుర్తింపు ఉంటుంది అనటానికి నిదర్శనం తనకు ఈ పదవిని దక్కడమేనని అన్నారు. ముఖ్యంమత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అపార్ ఖాతా నియమావళి పై అవగహన

ప్రజాశక్తి - క్రోసూరు

దేశవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఇకపై ఆధార్ తరహాలో అపార్ గుర్తింపు కార్డు అందుబాటులోకి రానుందని క్రోసూరు ఎంఇఒలు ఏకుల ప్రసాదరావు, గణేష్ తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎంఇఒ కార్యాలయంలో హెచ్ఎంలతో వారు బుధవారం సమావేశమై అపార్ ఖాతా నియమావళిపై అవగహన కల్పించారు. 'వన్ నేషన్- వన్ ఐడి' పేరుతో 17 అంకెలుండే ఈ కార్డులు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిపారు. అపార్ ఖాతా నమోదుకు ప్రతి విద్యార్థీ జనన ధ్రువకీరణ పత్రం, ఆధార్ కార్డు వివరాలు, ఒకే విధంగా ఉండాలని, ఈ వివరాల్లో తల్లిదండ్రుల పేర్లు, విద్యార్థుల పేర్లు, పుట్టిన తేదీ ఒకేలా లేకుంటే అపార్ ఖాతా నమోదు కాదని చెప్పారు. వీటిల్లో వ్యత్యాసాలుంటే వెంటనే సరిచేసి వచ్చేనెల 20వ తేదీలోపు పాఠశాలలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఒక్కసారి అపార్ ఐడి నమోదయ్యాక సవరించలేమన్నారు. తల్లిదండ్రుల కమిటీ సమవేశం వచ్చేనెల 5న నిర్వహించాలని చెప్పారు.

హెచ్ఐవి/ఎయిడ్స్ పట్ల అవగాహన కోసం స్టాల్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఎయిడ్స్ డే సందర్భంగా పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ , జిల్లా ఎయిడ్స్ నివారణ-నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ గురించి ప్రజలకు అవగాహనా కోసం తాత్కాలిక స్టాల్ ఏర్పాటు చేశామని జిల్లా లెప్రసీ,ఎయిడ్స్ - టీబీ అధికారి డాక్టర్ మురళీకృష్ణ బుధవారం తెలిపారు. గురవారం వరకు నిర్వహించనున్న స్టాల్‌ను అర్టీసీ అధికారులతో కలిసి డాక్టర్ మురళీకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. ప్రయాణికులు, ప్రజలు ఈ స్టాల్ సందర్శించి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. స్టాల్‌లో హెచ్ఐవి ప్రివెన్షన్‌లో పనిచేస్తున్న ఎన్‌జిఒ సిబ్బంది అందుబాటులో ఉండి సందేహాలను నివృత్తి చేస్తారన్నారు. పల్నాడు జిల్లాలో సమగ్ర సలహా, పరీక్ష కేంద్రాలు ఐసిటిసి-8 (నరసరావుపేట, చిలకలూరిపేట, గురజాల, వినుకొండ, అమరావతి, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, మాచర్ల) గర్భిణులకు పిపిటిసి-1(నరసరావుపేట) కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏరియా ఆసుపత్రుల్లో ఉచిత హెచ్.ఐ.వి పరీక్షలు చేస్తారని తెలిపారు.

బాల్య వివాహాలు చేస్తుంటే చెప్పండి..

ప్రజాశక్తి-ఈపూరు

బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం అందరూ సహకరించాలని అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. బాల్య వివాహాల నివారణపై అవగాహనకు మండల కేంద్రమైన ఈపూరులో అంగన్వాడి కార్యకర్తలు బుధవారం కొవ్వొత్తులతో ర్యాలీ చేసి అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. బాల్యవివాహాలపై ఏవైనా సమాచారం ఉంటే గ్రామ సచివాలయం, ఐసిడిఎస్ కార్యాలయలలో సమాచారం అందించాలన్నారు. బాల్య వివాహాల వల్ల అనర్థాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రభాకరరావు, అంగన్వాడి సూపర్వైజర్ చిన్నమ్మాయి, వెలుగు సీసీలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని సాతులూరు సచివాలయ వద్ద

అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు చేయొద్దని, బాలికల చదువుకు, ఆరోగ్యానికి ఆటంకం కలిగించొద్దని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ, ర్యాలీ చేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.పద్మ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

బాల్య వివాహాల వల్ల నష్టాలపై మండల కేంద్రమైన యడ్లపాడులో గురువారం అవగాహన కల్పించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి విద్యార్థులతో ర్యాలీ అనతతరం ప్రతిజ్ఞ చేయించారు. మండల, స్థానిక అధికారులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఆవిష్కర్తలుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఎంఎం రెడ్డి స్మారక ఫార్మసీ విద్యార్థులతో విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ కెసి చౌదరి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సాంకేతికను అందిపుచ్చుకుని ఆవిష్కర్తలుగా, పారిశ్రామికవేత్తలుగా విద్యార్థులు ఎదగాలని కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ కెసి చౌదరి అన్నారు. నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంలోని ఎఎం రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో ఇన్నోవేషన్ - ఎంటర్ప్రైడ్ న్యూస్ అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించగా కెసి చౌదరి మాట్లాడుతూ ఎంఎస్ఎంఇ సంస్థ ద్వారా నూతన పరిశ్రమల స్థాపనకు యువతను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ఆర్థిక తోడ్పాటును అందిస్తుందని చెప్పారు. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఫార్మా రంగంలో, ఔషధ తయారీలో నూతన పద్ధతులకు

కెసి.చౌదరి ని సత్కరిస్తున్న కళాశాల సిబ్బంది

అనుగుణంగా పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణ్‌రావు, డీన్ డాక్టర్ ఎంఎల్ సురేఖ, కార్యక్రమ కో-ఆర్డినేటర్ సిహెచ్, అజయ్‌కుమార్, డాక్టర్ డి.అశోక్‌రెడ్డి, విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

అమరావతిలో రిపబ్లిక్ డే వేడుకలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో తొలిసారిగా రిపబ్లిక్ డే వేడుకల నిర్వహణకు పభుత్వం నిర్ణయనికొచ్చింది. ఇందులో భాగంగా రాయపూడి వద్ద అధికారులు బుధవారం స్థలాన్ని పరిశీలించారు. రాయపూడి వద్ద ఎన్ఆర్‌టి (నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ) ఐకాన్ టవర్ నిర్మాణానికి గత టిడిపి ప్రభుత్వం హాయంలో భూమిని కేటాయించింది. 2018 జూన్ 22న ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు దీనికి శంకుస్థాపన చేశారు. 2019లో వైసిపి అధికారంలోకి రావడంతో ఐకాన్ టవర్ నిర్మాణం ఊసే లేకుండా పోయింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఐకాన్ టవర్ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలని భావిస్తోంది. స్థలాన్ని పరిశీలించారు. సిఆర్‌డిఎ కమిషనర్ కాటంనేని భాస్కర్, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, లా అండ్ ఆర్డర్ అదనపు ఎస్పి ఎటివి రవి కుమార్, డీఎస్పీ మురళీకృష్ణ పరిశీలించారు.

రాయపూడి వద్ద ఎన్ఆర్‌టి నిర్మాణానికి కేటాయించిన స్థలం

మండల సమైక్య సమావేశం రసాభాస

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రత్తిపాడు మండలంలోని గొట్టిపాడుకు చెందిన యనిమెటర్‌పై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆమె తప్పు చేశానని లిఖిత పూర్వకంగా ఇచ్చినా ఎందుకు కొనసాగిస్తున్నారని మండల సమైక్య సమావేశంలో అధికారులను గొట్టిపాడుకు చెందిన లక్ష్మీగణపతి గ్రూప్ సభ్యులు రాధకృష్ణ గ్రామ సంఘం అధ్యక్షులు కె.రజిని నిలదీశారు. సమావేశం ప్రత్తిపాడులో బుధవారం నిర్వహించగా గొట్టిపాడుకు చెందిన శ్రీకాంత అనే యనిమేటర్‌కు, వారి పరిధిలోని సభ్యులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని, వారిని వాట్సప్ గ్రూప్ నుండి ఎందుకు తొలగించారని అడిగారు. సమవేశంపై సిసి శ్రీనివాసరావును అడిగితే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న యనిమేటేర్‌ని అడిగి చెప్తా అంటున్నారని, ఇదంతా దేనికి నిదర్శనమని అన్నారు. గ్రూపులకు తెలియకుండా రాజకీయ నాయకుల ప్రమేయంతో తీస్తారా యానిమేటర్‌ను ఎలా తొలగిస్తారని నిలదీశారు. ఓ యానిమేటర్ అవినీతి చేయగా దాన్ని అంగీకరిస్తూ ఆమె ఇచ్చిన లేఖను అధికారులకు చూపి, అధారాలనూ ఇచ్చి చర్యల కోసం డిమాండ్ చేశారు.

దారులు మూసి దోబూచులు

(మొదటి పేజీ తరువాయి)

జెకెసి కళాశాల రోడ్డులోకి వెళ్తున్నారు. జెకెసి కళాశాల రోడ్డులో డీమార్టు, మరో ఆస్పత్రి వద్ద ట్రాఫిక్ జామ్‌ను సాకుగా చూపి ఈ జంక్షన్ మూసివేశారు. ఇక్కడ వాహనదారులు రాంగ్ రూట్‌లో వెళ్తున్నారు. వెల్‌కం హోటల్ వద్ద జంక్షన్ మూసివేయడం వల్ల నవభారత్ నగర్ జంక్షన్ నుంచి కుడి వైపునకు వచ్చి రాంగ్ రూట్‌లో ఎక్కువ మంది బృందావన్ గార్డెన్స్ రోడ్డులోకి వెళ్తున్నారు. ఇదే సమయంలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు ఇంటి నుంచి గుజ్జనగుండ్లకు వెళ్లే వాహనదారులకు, ఆకస్మికంగా ఎదురుగా వస్తున్న వాహనాలను చూసి తప్పుకోవడం కష్టంగా మారుతోంది. వెల్‌కం హోటల్ వద్ద బస్సులు, ఆటోలు కోసం వేసి ఉండే ప్రయాణికులకు విద్యానగర్ నుంచి రాంగ్ రూట్ హోటల్ మార్గంలో వచ్చి నవభారత్‌నగర్, గుజ్జనగుండ్లకు వెళ్తుండటంతో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తున్నాయి. పట్టాభిపురం రోడ్డులో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. బ్రాడీపేట తాలుకా బస్టాపు వద్ద శంకర్ విలాస్ మీదుగా వచ్చే బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులకు అరండల్‌పేట పోలీసు స్టేషన్ మార్గం నుంచి వాహనదారులు రాంగ్ రూట్‌లో వచ్చి ఇబ్బంది కలిగిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కూడా జంక్షన్ మూసివేయడం వల్ల పట్టాభిపురం వెళ్లే వారు ముందుకు వెళ్లి పోలీసు పేరేడ్ గ్రౌండ్స్ వద్ద యూ టర్న్ తీసుకోకుండా రాంగ్ రూట్‌లోనే వెళ్లిపోతున్నారు. నగరంలోని చాలా ప్రాంతాలో ఇటీవల కాలంలో కార్లు, ద్విచక్ర వాహన దారులు యథేచ్ఛగా రాంగ్ రూట్‌లో వెళ్లి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు దృష్టి సారించడం లేదు. కేవలం విఐపిలు వస్తున్న మార్గాల్లో వారు వచ్చి వెళ్లే వరకే అక్కడ ట్రాఫిక్ పోలీసులు ఉంటున్నారు. కూడలి ప్రదేశాలు మూసి చేతులు దులుపుకొంటున్నారనే విమర్శలు ఉన్నాయి.

తేమశాతం 25 ఉన్నా ధాన్యం కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ధాన్యాన్ని తేమ శాతం సడలించి కొనుగోలు చేయాలని, లోడింగ్ కాటాకు కూలి బస్తాకు రూ.25 పెంచాలని కోరారు. రైతులు ధాన్యం నూర్చిన వెంటనే మార్కెట్‌కు, మిల్లుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, కేరళ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో మాదిరి ఇక్కడ కూడా కేంద్ర ప్రభుత్వం ధరకు రూ.500 బోనస్ ప్రకటించాలన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు ప్రతి గ్రామంలోనూ స్థలాలను సేకరించి, అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 25 శాతం వరకు తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, నగదును 24 గంటల్లోనే జమ చేస్తామని చెప్పారు. ప్రైవేట్ వ్యాపారులు కనీస మద్దతు ధర కంటే తక్కువకు కొంటే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. చిర్రావూరులోని ధాన్యాన్ని సాయంత్రం లోగా కాటా వేసి లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు పి.కృష్ణ, పి.సుబ్బారావు, బి.గోపాలరావు, పి.శివనాగేశ్వరరావు, ఎ.శ్రీనివాస్ ఉన్నారు.

చలపతి ఇంజినీరింగ్‌లో ఓటుపై అవగాహన

ప్రజాశక్తి -తాడికొండ

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కొరకు దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎం గంగరాజు అన్నారు. లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో నందు బుధవారం విద్యార్థులకు సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 జనవరి ఒకటవ తేదీకి పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారు ఫారం 6 అర్జీని దాఖలు చేయాలన్నారు. విద్యార్థులకు ఓటర్ హెల్ప్ లైన్, ఫారం 6 నమోదుకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ప్రస్తుతం 17 సంవత్సరాలు జరుగుచున్నవారిని ప్రాస్పెక్టివ్ ఓటర్గా పరిగణిస్తారని వారుకూడా ఓటు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. క్రొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి ఈనెల 28 చివరి తేదీ అని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె నాసరయ్య, ఈడిటి మోహిని, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరరావు, కుమారి, దేవరాజు, సయ్యద్ నల్లా, తదితరులు పాల్గొన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
S.O.P. No.89 / 2024

Between:
Bysani Dhanalakshmi, D/o.Lakshmi Prasad Rao, W/o.B.Narasimha Rao, R/o. D.No.8-3-231/A/321/322, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad. ...Petitioner
And
1)Employees Provident Fund Organisation Regional Office, Bhavishya Nidhi Bhavan, 3rd Line, Krishna Nagar, Guntur,2)Pinnamaneni Siddardha Institute of Medical Sciences and Research foundation, ChinnaAvutapalli, Gannavaram (Md), Krishna Dt.
....Respondents

పై నెంబర్ యస్.ఓ.పి.ని ఈ పిటీషనరు పేరుతో రూ.3,49,380/-లకు వారసత్వ సర్టిఫికేట్ ఇప్పించమని పై నెంబరు యస్.ఓ.పి.ని దాఖలు చేయగా శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.28-12-2024**కి వాయిదా వేసినారు. కావున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నవారు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥**లకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలయును లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

B. VIJAYA KRISHNA
Advocate for Petitioner, Guntur

బహిరంగ ప్రకటన

షేక్ నూర్ మొహమ్మద్ అనే నేను వినుకొండ ఆర్‌టిసి డిపో డ్రైవర్‌గా నెం. AP/295/E.725088 రిజిస్ట్రేషన్‌తో ఉద్యోగం చేయుచూ రిటైర్ అయినాను. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లో పై రిజిస్ట్రేషన్ నెంబరుతో నాపేరు షేక్‌నూర్ మొహమ్మద్‌గా నమోదు చేసుకొనియున్నాను. నా పేరు రిజిష్టర్‌లో పొరపాటున నాపేరు బదులు ఎన్.మోహనరావుగా నమోదు చేసుకొనబడి యున్నది. I.D.E.725088 గల నెంబరు షేక్ నూర్ మొహమ్మద్‌కు చెందినది మాత్రమేగాని ఇతరులకు చెందినది కాదు. పొరపాటున టైపు చేసిన తప్పును సవరించి షేక్ నూర్ మొహమ్మద్ I.D.E.725088 పేరుతో నేను తప్ప ఎవరు లేనందున నా ఐ.డి.ని ధృవీకరిస్తూ ఈ ప్రకటన చేయడమైనది.

ఇట్లు
షేక్ నూర్ మొహమ్మద్
I.D.E.725088

రోల్ మోడల్‌గా విద్యార్థులు నిలవాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

పోటీ ప్రపంచంలో అనుకున్న రంగాలలో రాణించాలంటే కృషి పట్టుదల అవసరమని తద్వారా ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చని వర్సిటీ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగ అధిపతి, దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ఉన్న ఆమోదిని స్వచ్ఛంద సంస్థలో భోజన వితరణ కార్యక్రమం జరిగింది. వర్సిటీ ఉద్యోగులు కొలికపూడి సురేష్, ప్రశాంతి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. భవిష్యత్తులో కృషితో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. నేటి సమాజానికి రోల్ మోడల్ గా నిలవాలని సూచించారు. సామాజిక స్పృహతో, సమాజంపై అవగాహనతో సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్న దాతలను అభినందించారు.

పాముకాటుతో మహిళ మృతి

ప్రజాశక్తి -అమరావతి

జయలక్ష్మి (ఫైల్ ఫొటో)

మండల పరిధిలోని అమరావతి గ్రామానికి చెందిన ఒక మహిళ పాముకాటుతో మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం అమరావతికి చెందిన చెవిటికంటి జయలక్ష్మి (55) తన ఇంటి పెరడులో మొక్కలు నీళ్లు పెట్టే క్రమంలో పాము కాటుకు గురయ్యింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను స్థానికులు స్థానిక సీతారామయ్య హాస్పిటల్‌కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం అమరావతి ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం గుంటూరు జిజిహెచ్‌కు తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో జయలక్ష్మి మృతిచెందారు. అమరావతిలోని డాక్టర్ సీతారామయ్య వైద్యశాలలో దాదాపు మూడు దశాబ్దాలకు పైగా నర్సుగా పనిచేసిన ఆమె మండలంలో అందరికీ సుపరిచితులు. మృతురాలు జయలక్ష్మి భర్త ప్రసాద్ సీనియర్ పాత్రికేయుడుగా పనిచేసి కరోనా సమయంలో మృతి చెందారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉద్యోగ నిమిత్తం గుంటూరు, విజయవాడలో ఉన్న ఆమె కుమారులు తల్లి మరణ వార్త తెలియడంతో హుటాహుటిన అమరావతి చేరుకున్నారు. సీతారామయ్య నర్సింగ్ హోమ్‌లో పనిచేస్తూ ఎంతోమంది రోగులకు వైద్య సేవలను అందించి మంచి పేరు తెచ్చుకున్న జయ ఆకస్మిక మరణం పట్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు సంతాపం తెలిపారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

అగ్ని ప్రమాదంలో ప్లాస్టిక్ సామగ్రి దగ్ధం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్లో విజయ పికిల్స్ ఎదుట ఉన్న ప్లాస్టిక్ సామాగ్రి షాపులో బుధవారం అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఎం అస్లాం ప్లాస్టిక్ షాప్ పెట్టుకుని ఉంటున్నారు. పక్కనే ఉన్న డస్ట్ బిన్ దగ్గర అగ్ని ప్రమాదం జరిగినట్లుగా తెలిపారు. రూ.పదివేల ఆస్తి నష్టం జరిగిందని చెప్పారు. కాగా పక్కనే విద్యుత్ స్తంభాలు ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో పెను ప్రమదం తప్పిందన్నారు. సంఘటనపై విచారణ చేపట్టినట్లుగా ఆయన తెలిపారు.

ఐదుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - మాచర్లరూరల్

మండల పరిధిలోని గన్నవరంలో కోడి పందేల స్థావరంపై రూరల్ పోలీసులు దాడి చేశారు. దాడిలో 5గురిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ40,020 నగదు, రెండు కోళ్ళను సీజ్ చేసినట్లు రూరల్ ఎస్ఐ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణ మాట్లాడుతూ రూరల్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. అటువంటి వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT & SESSIONS JUDGE-CUM- FAMILY COURT RANGAREDDY DISTRICT AT :: KUKATPALLY
OS.No 260 of 2021

Between:
Sri.S.Subbarayulu, S/o.Late S.Rajaiah, (Since Died, successor/LR/Legal heir of deceased Smt.S.Devika Rani, D/o. Late S.Subbarayulu
... Plaintiff
AND
Mr.G.Srinivas Babu & others
... Defendants

To
1. Mr.G.Srinivas Babu, S/o.G.Rama Krishna Murthy, Aged about 48 yrs, Occ: Business, R/o.8-3-903/8, Nagarjuna Nagar, Ameerpet, Hyderabad.
2. Smt.K.Rekha, W/o.K.Sunil Kumar, Aged about 46 yrs, Occ: Housewife, R/o.101 D.R.K.Towers, B-Block, Bhagyanagar Colony, Opp. to KPHB, Hyderabad-72, T.S. Also at #11324 Chappell Ridge CT Glen Allen, VA 23059-5653, USA.
3. Mr.A.Srinivasa Rao, S/o.A.Subba Rao, Aged about 56 yrs, Occ: Agriculture, R/o. Lingaraopalem, Eddlapadu Mandal, Guntur District, A.P.
4. Smt.G.Swarjaya Lakshmi, W/o. G.Srenivasa Rao, Aged about 54 yrs, Occ: Housewife, R/o. Chinamana gundam, Konakana Mitta Mandal, Prakasam District, A.P.
5. M/s.Tarakarama Estates Ltd., Regd. Office at H.No.8-3-903/8, Nagarjuna Nagar Colony, Ameerpet, Hyderabad, represented by its Managing Director, Mr.G.Srinivas Babu, S/o.G.Rama Krishna Murthy.
6. M/s.Andhra Infra Projects & Industries Pvt.Ltd., Regd. office at H.No.8-3-903/8, Nagarjuna Nagar Colony, Ameerpet, Hyderabad, represented by its Managing Director, Mr.G.Srinivas Babu, S/o.G.Rama Krishna Murthy.
... Defendants No.1 to 6.

NOTICE

Whereas the plaintiff has instituted the above suit against you No.1 & 6 and another for Partition and Separate Possession. You Defendant No.1 to 6 hereby summoned to appear in this court in person or by a pleader on 13 th day of December, 2024 at 10.30 A.M., to answer the same, failing which the suit will be decided exparte.

// BY THE ORDER OF THE COURT//
Sd/- M/s.M.Naga Raju, & Associates,
Advocates
A/78, Phase-II, Allwyn Colony,
Kukatpally, Hyderabad-72.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషినల్ సివిల్ జడ్జికోర్టు (సీనియర్ డివిజన్) నందు
ఐ.పి నెం.48/2024

బిట్వీన్ :
అచ్చి రవి తండ్రి అంకమ్మ, హిందు, R/o. డోర్. నెం. 3-92/ఎ, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
.... పిటిషనర్

V/S

1. దొడ్డి శ్రీను S/o యోగయ్య, హిందూ, R/o. డోర్.నెం. 1-18, పెట్లూరివారిపాలెం గ్రామం, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
2. ఓర్చు అంకమ్మరావు S/o యమలయ్య, హిందూ, R/o. డోర్. నెం.2-35, ఉప్పలపాడు గ్రామం, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
3. కల్లు కోటేశ్వరరావు S/o రాఘవులు, హిందూ, R/o పెట్లూరివారిపాలెం గ్రామం, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
4. వల్లెపు కొండలు S/o రామారావు, హిందూ,R/o డోర్. నెం. 3-35, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
5. వల్లెపు వసంత S/o కొండలు, హిందూ, R/o డోర్. నెం. 3-46, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
6. వల్లెపు సుబ్బారావు S/o కొండలు, హిందూ,R/o డోర్. నెం. 3 - 46, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJCపల్నాడు జిల్లా.
7. రాజుగారి బుల్లెబ్బాయి S/o మోహనరావు హిందూ, R/o. డోర్. నెం.2-85, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
8. అచ్చి సీతమ్మ W/o కోటేశ్వరరావు, హిందూ, R/o డోర్. నెం. 2-64, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
9. అచ్చి వెంకట్రావు S/o ఏడుకొండలు, హిందూ, R/o డోర్. నెం. 1-39, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
10. కుంచాల ఆంజనేయులు S/o సుబ్బారావు, హిందూ, R/o డోర్. నెం. 2 - 465, అచ్చమ్మ పాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
11. పల్లపు వెంకటేశ్వర్లు పురఫ్ గజ్జలు S/o బాపులు, హిందూ, R/o డోర్. నెం.2-67, అచ్చమ్మ పాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
12. కుంచాల వేణు S/o వెంకటేశ్వర్లు, హిందూ, R/o డోర్. నెం. 2 - 44, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
13. కుంచాల వెంకటేశ్వర్లు S/o వెంకట్రావు, హిందూ, R/o డోర్. నెం.2-44, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
14. పల్లపు అంకమ్మరావు S/o నారాయణ, హిందూ, R/o డోర్.నెం. 1-66, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
15. అచ్చి సాంబశివరావు S/o అంకమ్మ, హిందూ, R/o డోర్. నెం. 2-98, అచ్చమ్మపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం శివారు, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
16. దేరంగుల శ్రీకాంత్ S/o చిన్నవెంకటేశ్వర్లు, హిందూ, R/o డోర్. నెం. 1-35, అర్వపల్లి రోడ్డు, ఉప్పులపాడు గ్రామం, నరసరావుపేట మండలం, మరియు JCJC పల్నాడు జిల్లా.
17. బండారు వెంకటేశ్వరరావు S/o వెంకటరావు, హిందూ, R/o డోర్. నెం. 1-35, సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం, చిలకలూరిపేట JCJC పల్నాడు జిల్లా.
18. గుంజి కొండమ్మ W/o బుల్లెయ్య, హిందూ, R/o డోర్. నెం. 1-18, మక్కెనవారిపాలెం గ్రామం, కొమ్మాలపాడు, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి JCJC

పై తెలిపిన ఐపిలో పిటిషనర్‌ని దివాలాదారునిగా ప్రకటించుకొనుటకు పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. పైన తెలిపిన దాఖలా ఐపి ది.27-12-2024వ తేదీన ప్రతివాదులు నోటీస్ నిమిత్తం వాయిదా వేయబడిఉన్నది. ఇందుమూలముగా ప్రతి వాదులందరికి తెలియజేయునది ఏమనగా పైన ఉదాహరించిన తారీకున ప్రతివాదులు అందరు పైన తెలిపిన కోర్టుకు హాజరు అయ్యి వారు వారి అభ్యంతరములు తెలియచేసుకొనవలసినదిగా తెలియచేయడమైనది. పైనుదహిరంచిన తారీకున ప్రతివాదులు కోర్టుకు హాజరుకానియెడల కోర్టు వారు ప్రతివాదులకు అభ్యంతరము లేదని భావించి తగు చర్యలు తీసుకోనేదరు.

ఇట్లు,
సింగం చంద్రశేఖర్,
వై సురేష్బాబు,
అడ్వకేట్స్
ప్రకాష్ నగర్, నరసరావుపేట.
ఫోన్ నెం. 95734 27200, 9603540082

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE- CUM JUDGE FAMILY COURT MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: KUSHAIGUDA
F.C.O.P 969 OF 2016

Between:
K.N.V.S. Sri Lakshmi
.... Petitioner
And
G.V.N.N. Raghava Dinakar
.... Respondent

To,
Ganagaraju Venkata Naga Narsimha Raghava Dinakar, S/o. Late. Ravi Mohan, Door. No. 16-23-7/A (60-12-85 old), Ward. No.16, Near Shivalayam, Old Guntur, Guntur Town Guntur District, Andhra Pradesh-522001.

Please take notice that the above F.C.O.P. has been filed by the Petitioner for divorce. The F.C.O.P. is posted to 23-12-2024, for your appearance. On that day, you have to attend before the Hon'ble Court either by person or through advocate at 10.30 AM., failing which the F.C.O.P. will be decided on merits as per law.

BY ORDER OF THE COURT
P. RAGHAVENDRA RAO
S. SATISHKUMAR
Advocates
Counsel for the Petitioner

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION) :: GUNTUR
E.P.No. 100 / 2019 IN O.S.No. 264 / 2018

Between:
Mamidi Vasu Deva Rao ...D.Hr
And
Muttuluri Bala Linga Reddy@Water Reddy ...J.Dr

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్ తాలూక ఆస్తిని వేలంవేయుటకు శ్రీ కోర్టు వారు **ది.30-12-2024**వ తేదికి వాయిదావేసినారు. కావున వేలం పాటలో పాల్గొన దలచినవారు వాయిదారోజున **ఉ॥గం॥10-30ని॥** లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. కోర్టు వారి షరతులకు లోబడి వేలంపాట జరుగును.

Schedule:Guntur Dt., Nallapadu Sub-Dt., within Guntur Municipal Corporation Limits, Not Town-Surveyed-Nallapadu Village, D.No. 69B, out of extent of Ac.0.17 cents Door No. 2-14-143/3(as per the orders of the Hon'ble Court in E.A. No.01/ 2024 dated. 21-06-2024 was amended) an extent of 50sq.yards i.e 41-80sq.meters of vacant site together with building constructed therein, being bounded by;**East:**Property of Akamma-26 ft; **South:**Property of Vudumula Narisireddy-26 ft; **West:**Property of Madaraju Srinivasa Rao, 26ft;**North:**12ft.wide road;15ft.Within these boundaries an extent of 50 sq.yards i.e. 41.80 Sq.Meters of vacant site.
Amina Value: Rs.60,00,000/-
Market Value: Rs. 15,00,000/-
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం వాయిదా ది.30-12-2024
ఫర్దర్ హియరింగ్ ది.06-01-2025

లక్కిశెట్టి ప్రసాద్, డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్
శ్రీనివాసరావుతోట, గుంటూరు, సెల్: 9848590033

పెయిడ్ హాలిడేస్ కోసం వినతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గుంటూరు టౌన్-2 డివిజన్ పరిధిలో పనిచేస్తున్నటు వంటి షిఫ్ట్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్/వాచ్మెన్లకు వారానికి ఏడురోజుల పెయిడ్ హాలిడేస్ ఇవ్వడం లేదని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ హెచ్-176 (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు జల్లెడ రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు అసిస్టెంట్ ఇంజనీర్ టెక్నికల్ (ఎఇటి) దానియేలుకు జూనియర్ ఎకౌంట్స్ అధికారి (జెఎఒ) చెన్నకేశవులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. వచ్చేనెల 2వ తేదీనాటికి సమస్యలు పరిష్కరించకుంటే ధర్నాలు, రిలేనిరాహార దీక్షలు చేస్తామని చెప్పారు. గుంటూరు జిల్లా పరిధిలోని అన్ని డివిజన్లో పెయిడ్ హాలిడేస్ ఇచ్చినా చిలకలూరిపేట సబ్ డివిజన్, రూరల్ వన్ సబ్ డివిజన్‌లో ఇవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో సాయి, రాజేష్, నాయక్, నాగార్జున, బాలాజీ నాయక్, సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

8న సాగునీటి సంఘాలకు ఎన్నికలు

ప్రజాశక్తి - రెంటచింతల

మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోనే 16 సాగునీటి సంఘాలకు డిసెంబర్ 8వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు మల్లవరం మేజర్ ఎఇఇ కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. అదే రోజున నామినేషన్లు దాఖలు, పరిశీలన, విత్ డ్రా,పూర్తయిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తామన్నార. ఒక్కో సాగునీటి సంఘం పరిధిలో కనిష్టంగా 1900 మంది ఓటర్లు ఉండగా మొత్తం 31 వేల ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణపై గురజాల ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఎన్నికల సిబ్బందికి ఒకరోజు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. 2015 తర్వాత సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించడం ఇదే ప్రథమమన్నారు.

స్త్రీ పాత్రలో వెంకట ప్రసాదరావు నటనకు ప్రశంసలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కార్తీకమాసం వన భోజనాలు సందర్భంగా సత్తెనపల్లి మండలం కందులవారిపాలెంలో స్థానిక బ్రహ్మంగారి గుడి వద్ద 'శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర' నాటకాన్ని ప్రదర్శించారు. స్థానిక కళాకారులు ఎలిశెట్టి వెంకట ప్రసాదరావు 'ఆదంబీ' స్త్రీ పాత్రలో తన నటనా కౌసలాంతో పలువురి ప్రశంసలు అందుకున్నారు.

నాదెండ్ల జెడ్‌పి పాఠశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి - నాదెండ్ల

మండల కేంద్రమైన నాదెండ్లలోని జెడ్‌పి పాఠశాలను పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ బుధవారం సందర్శించారు. రికార్డుల పరిశీలనతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు

దారులే లేని ఊళ్లు..!

రాకపోకలతో పొలాల్లో ఏర్పడిన బాట

బ్రిడ్జి పక్కన కోతకు గురవుతున్న కరకట్ట

చిలకలూరిపేట నుంచి నాగబైరువారిపాలెం, ఈవూరివారుపాలెం వెళ్లే రోడ్డు దుస్థితి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రహదార్లు మరమ్మతులు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటం చేస్తుంటే మరోవైపు తమకు కనీసం రాకపోకలకు మార్గాలే లేవని కొన్ని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండలంలోని నాగబైరువారిపాలెం, గోరంట్లవారిపాలెం, ఈవూరువారిపాలెం, మిట్టపాలెం గ్రామాలు గొట్టిపాడు పంచాయతీ పరిధిలోకి వస్తాయి. గొట్టిపాడులో పొగాకు, శనగ సాగవుతుంటాయి. పొలాలకు వెళ్లడానికి సరైన దారుల్లేక సాగు సీజన్‌లో స్థానిక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. మరోవైపు చుట్టుపక్కల గ్రామాలకు రాకపోకలకు సైతం మార్గం పొలాల్లో నుండే కావడంతో వాహన రాకపోకలతో పంటనూ కొంత నష్టపోతున్నారు. వర్షం వస్తే ఈ మార్గాల్లో రాకపోకలు దాదాపు అసాధ్యం. చిలకలూరిపేట నుండి నాగబైరువారిపాలెం, ఈవూరువారిపాలేనికి రహదారి ఉన్నా అది పూర్తిగా ధ్వంసమైంది. నాగబైరువారిపాలెం వద్ద చిన్ని బ్రిడ్జి నిర్మించగా కాల్వ కరకట్ట కోతకు గురవుతుండడంతో బ్రిడ్జి సైతం ప్రమాదంలో పడింది. రహదారి మరమ్మతులు చేపట్టిన ప్రభుత్వం తమ గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

జల్‌జీవన్ మిషన్ కింద మొదలవ్వని పనులు 41

ఎమ్మెల్యే సమీక్షలో వివరించిన అర్‌డబ్ల్యూఎస్ అధికారులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

జల్‌జీవన్ మిషన్ నిధులను గత ఐదేళ్లలో ఉపయోగించని కారణంగా గ్రామాల్లో నీటి సమస్యలు పెరిగాయని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్ఎస్‌పి అధికారులతో తన నివాసంలో బుధవారం సమీక్షించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చేనెల 5న జరగనిన్న నీటి సంఘాల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. పసుమర్రులో చెరువును రూ.6 కోట్లతో అభివృద్ధి చేసినా నీటి సరఫరాలో సమస్యలు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. జల్‌జీవన్ మిషన్ కింద నియోజకవర్గంలో 64 పనులకు రూ.30 కోట్లు విడుదలైన నేపథ్యంలో పనుల పురోగతిపై వివరణడిగారు. ఇప్పటి వరకు 18 పనులు పూర్తి కాగా, 5 పనులు జరుగుతున్నాయని, 41 పనులు మొదలు కాలేదని అధికారులు తెలిపారు. వీటిని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

ఉమెన్స్ సేఫ్టీ యాప్‌పై 'కృష్ణవేణి'లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ కె.లేఖ ప్రియాంక

నరసరావుపేట పట్టణం చిలకలూరిపేట రోడ్డులోని కష్ణవేణి డిగ్రీ కళాశాలలో నరసరావుపేట మహిళా పోలీస్ ఉమెన్స్ సేఫ్టీ యాప్‌పై నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా రూరల్ ఎస్ఐ కె.లేఖ ప్రియాంక మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు, ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్‌లో జరిగే మోసాలు, ర్యాగింగ్ గురించి వివరించారు. చిన్న చిన్న విషయాలను ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని చెప్పారు. సమస్య వచ్చినప్పుడు తల్లిదండ్రులతో, స్నేహితులతో, సన్నిహితులతో పంచుకోవాలని, ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలని సూచించారు. లక్ష్యం నిర్దేశించుకుని దాని సాధనకు పాటు పడాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ ఎం.శ్రీనివాసరావు, నరసరావుపేట మహిళా పోలీస్ శ్రావ్య, జ్యోతి, సౌజన్య, కళాశాల ఇన్‌ఛార్జి షేక్ సర్దార్ పాల్గొన్నారు.

వార్డుల వారీగా సమస్యలపై సిపిఎం వినతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబుకు సిపిఎం నాయకులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఇటీవల ఆ పార్టీ ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించగా స్థానికులు తెలిసిన సమస్యలపై కమిషనర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 12వ వార్డు తూర్పు మాలపల్లిలో చర్చి పక్కన ఉన్న 90 సెంట్లలో ఉన్న మురుగు కాల్వ నీటిని చార్లెస్ కాన్వెంట్ ఎదురుగా ఉన్న పెద్ద కాల్వలో కలిసేలా మరో కాల్వ నిర్మించాలని కోరారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలనీలో పార్కు నిర్మించాలని, చంద్రమౌళి పార్క్ వెనుక వైపున శ్మశాన వాటిక వెనక బజారు కలుపుతూ రోడ్డు వేయాలని, ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారానే నీటిని సరఫరా చేయాలని కోరారు. 17వ వార్డులో ప్రగతి స్కూల్ ఎదురుగా ఉన్న స్థలంలో జంగిల్ క్లియరెన్స్ చేయించాలని, రాచుమల్ల నగర్‌లోని గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన రోడ్డు వేయాలని, 25వ వార్డులో అంకమ్మ చెట్టు వద్ద గల బావి దగ్గర ఉన్న బోరింగ్‌ను బాగు చేయించాలని విన్నవించారు. అంకమ్మ చెట్టు వద్ద రోడ్డు ఇరువైపులా ఉన్న వారికి ఇంటి పన్నులు వేయాలని, నీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలని కోరారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో పారిశుధ్య కార్మికులను పెంచాలని, అన్ని ప్రాంతాల్లో సైడు కాల్వలు, విద్యుత్ దీపాలటు ఏర్పాటు చేయాలని, భూగర్భ డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో పేదలకు రూ.5 లక్షలతో ఇళ్లు కట్టివ్వాలని, చీరాల రూట్‌లో నరసింహస్వామి గుడి వద్ద రోడ్డులో రోడ్డును సరిచేయాలని కోరారు. 40 ఏళ్ల క్రితం వేసిన తాగునీటి పైపులైన్లలను మార్చి కొత్తవాటిని వేయాలన్నారు. కార్యక్రమంలో టి.ప్రతాప్‌రెడ్డి, ఎస్.లూథర్, ఎస్.బాబు, జె.రాజశేఖర్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో ఆంధ్ర సిబిఎస్ఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గుంటూరులో అథ్లెటిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాస్థాయిలో జరిగిన అథ్లెటిక్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చాటారని ఆంధ్ర సిబిఎస్ఇ పాఠశాల హెచ్ఎం ఎ.ఇందిరాదేవి బుధవారం తెలిపారు. అండర్-12 రన్నింగ్ రేస్‌లో జి. రెజీనా రోజ్ ద్వితీయస్థానాన్ని, సి. హెచ్ కీర్తి తృతీయ స్థానాన్ని, అండర్-20 విభాగంలో స్టాండింగ్ బ్రాడ్ జంప్ ఈవెంట్‌లో సి. హెచ్. కీర్తి ప్రథమ స్థానాన్ని, జి.రెజీనా రోజ్ తృతీయ స్థానాన్ని, అండర్-12 బాల్‌త్రోలో సి. హెచ్. కీర్తి ద్వితీయ స్థానాన్ని సాధించారని తెలిపారు. అండర్-16 షాట్ పుట్‌లో కె.సీతారామిరెడ్డి ద్వితీయ స్థానాన్ని, టి.మారుతి తృతీయ స్థానాన్ని, అండర్-16 జావెలిన్ త్రోలో కె.సీతారామిరెడ్డి ద్వితీయ స్థానం, అండర్-16 విభాగంలో 100 మీటర్స్ రన్నింగ్ రేస్లోలో జి.నవీన్ తృతీయ స్థానాన్ని, అండర్-16 విభాగంలో 800 మీటర్స్ రన్నింగ్‌లో కె.చంద్రశేఖర్‌రెడ్డి తృతీయ స్థానం సాధించారని చెప్పారు. ప్రతిభ చాటిన విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే, స్కూల్ సెక్రటరీ - కరస్పాండెంట్ కాసు మహేష్‌రెడ్డి, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు కె.పురుషోత్తం, పిఇటిలు ఆర్.హనుమ నాయక్, ఆర్.తులసీబాయి అభినందించారు.

విద్యార్థిదశ నుండే క్రమశిక్షణ, దేశభక్తి కలిగివుండాలి

ప్రజాశక్తి- మాచర్ల : స్వామి వివేకానంద కలలుగన్నా నవభారత నిర్మాణం జరగాలంటే విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి కలిగి, మహనీయుల అడుగుజాడల్లో నడవాలని శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద రామకష్ణ మిషన్‌ను స్థాపించి 125 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మాచర్ల శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పలు పాఠశాలలు, కాలేజీల్లో 'భారత జాతికి నా హితవు' అనే పుస్తకం ఆధారంగా జాగృతి పోటీలు నిర్వహించి విజేతలకు బహుముతులు ప్రదానం చేశారు. ఆదర్ష్ పాఠశాల పిన్సిపల్ ఝాన్సీ, ఉపాధ్యాయులు చాముండేశ్వరి పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, మన ఓటు దేశ భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం) కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటు ద్వారా తమకు నచ్చిన, సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే వీలు కల్గుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమని, భావి భారతాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండే ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను బిఎల్‌ఓల ద్వారా, ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నూతన ఓటర్ కార్డులు జనవరి 25 నాటికి అందించడం జరుగుతుందన్నారు. అనంతరం 18 ఏళ్ల నిండిన విద్యార్థినులు ఓటు కోసం దరఖాస్తులు తీసుకొని, తాము ఓటు హక్కు పొందుతామని, తద్వారా ఎన్నికల్లో ఓటు

ప్రభుత్వ ఉమెన్స్ కాలేజీలో స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్

వేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఏఈఆర్‌ఓ, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, స్వీప్ నోడల్ అధికారి దుర్గాబాయి, స్కూల్ ఎడ్యుకేషన్ ఏడి నిర్మలారాణి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్నకుమారి, సూపర్వైజరి అధికార్లు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

బాల్యవివాహ రహిత జిల్లా కోసం కృషి చేయాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

దేశ అభివృద్ధికి బాల్య వివాహాలను అరికట్టటం ఎంతో అవసరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారధి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ గుంటూరు, క్రాఫ్ట్ ఎన్‌జిఓ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా చేయాలని కోరుతూ జిల్లా కోర్టులో బాల్యవివాహ వ్యతిరేక గోడ పత్రికను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి, నాల్గవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.కుమిదిని, ఒకటవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వై.గోపాలకృష్ణ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విజయ్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి తదితరులు

కుమార్, జి.తిరుపతిరావు, బిబిఏ శ్రీవాణి, న్యాయవాదులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా పోటీల్లో జిల్లా పవర్ లిఫ్టర్‌లకు పతకాలు

ప్రజాశక్తి - మంగళగిరి

తమిళనాడు రాష్ట్రంలోని సేలం పట్టణంలో ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగిన సౌత్ ఇండియా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ మెన్ అండ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుంటూరు జిల్లాకు చెందిన పవర్ లిఫ్టర్లు 2 బంగారు, 1 రజిత, 4 కాంస్య

పతకాలు సాధించిన జిల్లా పవర్ లిఫ్టర్లతో అసోసియేషన్ నాయకులు

పతకాలు సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని బుధవారం మంగళగిరి పిట్‌జోన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడితే తెలిపారు. సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మహిళా విభాగంలో ప్లస్ 84 కేజీల విభాగంలో బి చంద్రిక, సీనియర్‌లో బంగారు పతకం సాధించినట్లుగా తెలిపారు. స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ 2 సాధించినట్లుగా చెప్పారు. షేక్ సబీనా ప్లస్ 84 జూనియర్ విభాగంలో బంగారు పతకం సాధించినట్లుగా తెలిపారు. పి శ్రావణి సబ్ జూనియర్ విభాగంలో బ్రాంజె మెడల్, చాతుర్య బ్రాంజె మెడల్ మెడల్, వినయ్ శ్రీ బ్రాంచ్ మెడల్ పురుషుల విభాగంలో జి ఎం వర్ధన్ సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించినట్లుగా తెలిపారు. జి నాగ గణేష్ సబ్ జూనియర్ విభాగంలో బ్రాంజె మెడల్ సాధించినట్లుగా తెలిపారు. ఈ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గంట వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్ ఎన్ వంశీకృష్ణ, కోశాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్లు ప్రసాద్, భాస్కర్, బి చంద్రిక, జాయింట్ సెక్రటరీలు ఘట్టమనేని సాయి రేవతి, ఎస్ డి మస్తాన్ వలి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, జి మల్లేశ్వరరావు, పి. సందీప్, ఏ. పవన్ కుమార్, ఎస్.కె సుభాని, కె మధుబాబు మరియు క్రీడాకారులు క్రీడా ప్రముఖులు అభినందించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కోమ్మాకుల విజయభాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని అభినందించారు. మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

పన్ను బకాయిల వసూళ్లు వేగవంతం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు


మాట్లాడుతున్న కమిషనర్

గుంటూరు నగరంలో ఆస్తి, నీటి పన్ను బకాయిల వసూళ్లపై అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ప్రత్యేక దష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఛాంబర్‌లో డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో ఆస్తి, ఖాళీ స్థల పన్ను, నీటి మీటర్ల చార్జీల వసూళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారీగా పన్నుల వసూళ్లపై సమీక్షించి, లక్ష్యానికి తగిన విధంగా వసూళ్లు లేవని, రాబోయే రెండ్రోజుల్లో వార్డు సచివాలయాల వారీగా అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పన్ను వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌సిద్ధం చేసుకోవాలన్నారు. పెద్ద మొత్తంలో బకాయి ఉన్న అసెస్మెంట్ల నుండి వసూళ్ళకు రెవెన్యూ అధికార్లు చొరవ చూపాలన్నారు. మొండి బకాయిదార్ల లిస్టులు సిద్ధం చేయాలని, వారి నుండి వసూళ్ల బాధ్యత డిప్యూటీ కమిషనర్లు తీసుకోవాలని, స్పందించని మొండి బకాయిదార్ల నివాసాలకు ట్యాప్, డ్రైనేజి కనెక్షన్ తొలగించదానికి చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి పన్నుకూడా పెద్ద మొత్తంలో పెండింగ్ ఉందని, బకాయిల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వేగవంతం చేయాలని ఆదేశించారు. వార్డు సచివాలయాల వారీగా ప్రతి అసెస్మెంట్‌ని తనిఖీచేసి, అండర్, అన్ అసెస్మెంట్లను గుర్తించి, తదుపరి సమావేశం నాటికి డిమాండ్ లో పురోగతి ఉండాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, రెవెన్యూ అధికారులు బాలాజీ బాష, రెహ్మాన్, రవికిరణ్ రెడ్డి, సాదిక్‌భాష, పాల్గొన్నారు.

ఎంఆర్‌ఎఫ్ సెంటర్ పరిశీలన

స్థానిక పొన్నూరు రోడ్డులోని మెటీరియల్ రికవరీ ఫెసిలిటి సెంటర్ (ఎంఆర్‌ఎఫ్)ను సమర్ధవంతంగా నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఎంఆర్‌ఎఫ్‌ను, కొండయ్య కాలనీ, రాజీవ్‌గాంధీ నగర్, శ్యామల నగర్ ప్రాంతాల్లో అభివద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఎంఆర్‌ఎఫ్ సెంటర్‌కు ప్రతిరోజు ఎన్ని వాహనాల ద్వారా చెత్త వస్తుంది, అక్కడి నుండి జిందాల్‌కి తరలిస్తున్నది ఎంత తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వ్యర్థాలు అన్నీ ఈ-ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా పొన్నూరు రోడ్ లోని ఎంఆర్‌ఎఫ్ సెంటర్‌కి వచ్చి, అక్కడి నుండి పెద్ద కంపాక్టర్ల ద్వారా జిందాల్‌కి తరలించే ప్రక్రియ సమర్ధవంతంగా జరగాలన్నారు. పర్యటనలో డిఈఈలు మధుసూదన్, నాగభూషణం, శ్రీనివాస్, ఆర్.ఓ.లు రెహ్మాన్, రవి కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

వర్సిటీ వికాస ఎన్నికలకు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘం (వికాస) ఎన్నికలకు బుధవారం నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల అధికారి ప్రొఫెసర్ ఎస్. మురళీమోహన్ తెలిపారు. కాగా ఉద్యోగులు ఫ్రెండ్స్ ప్యానెల్ గా ఏర్పడి నామినేషన్ వేయటం జరిగింది.

ఫ్రెండ్స్ ప్యానెల్ అభ్యర్థులు

యన్. ప్రసాద్, (అధ్యక్షులు) డి. విజయ ప్రకాష్ బాబు, (ఉపాధ్యక్షులు), జె. శ్రీనివాస రావు, (కార్యదర్శి),టి. వెంకటేష్, యన్. నాగేశ్వరరావు (సంయుక్త కార్యదర్శిలు),కె యేషయ్య, (కోశాధికారి)

ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా అభ్యర్థులు

జి. శ్రీను, కె. శశిధర్, పి. నాగరాజు, యన్. వేంకటేశ్వర రావు.ఇ. శ్రీనివాస రెడ్డి.యన్. శ్రీనివాస రావు, టి. వేంకటేశ్వర రావు, సి.హెచ్. సాంబశివరావు, సి.హెచ్. ఆనంద్ నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి ప్రొఫెసర్ ఎస్. మురళీ మోహన్ తెలిపారు.

నిరసనలో మాట్లాడుతున్న కళ్యాణి

మహిళల హక్కులూ మానవ హక్కులే : ఐద్వా

ప్రజాశక్తి-గుంటూరు

మహిళలు, చిన్నారులపై దాడులు పెరిగాయని, దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయిని ఐద్వా నగర కార్యదర్శి ఏ.కళ్యాణి అన్నారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు హింస వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక దేవాపురంలో ఐద్వా నాయకులు అంజలి అధ్యక్షతన బుధవారం మహిళలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళ్యాణి మాట్లాడుతూ రోజుకు సగటున 140 మంది మహిళలు హత్యకు గురవుతున్నారని ఐక్యరాజ్యసమితి నివేదిక చెప్పిందన్నారు. పని ప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని, రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆమె అన్నారు. మహిళలకు రక్షణగా పని ప్రదేశాల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. మద్యం మత్తులో మాదకద్రవ్యాలు డ్రగ్స్ వలన ఇటువంటి దాడులు మహిళలపై ఎక్కువ అవుతున్నాయని, అశ్లీల వీడియోల వలన అటువంటి వెబ్సైట్‌ల వలన యువతపై చెడు ప్రభావం పడుతుందని అన్నారు. మహిళా హక్కులు మానవ హక్కులే అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, అనురాధ, రత్న, సుజాత ,కోటమ్మ, దానమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు

ఎలిమెంటరీ స్కూల్లో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఆర్‌సిఎం ఎలిమెంటరీ హైస్కూల్లో మండల విద్యాశాఖ అధికారి జిఎస్ రత్నము బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. రికార్డులు, రిజిస్టర్లు, టీచింగ్ డైరీలు, లెసన్ ప్లాన్స్, మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యత పరిశీలించారు. పాఠ్య ప్రణాళిక ఉత్తమైన బోధనలకు సంబంధించిన సూచనలు చేశారు. ఉత్తమమైన బోధనకు పలు రకాల సూచనలను అధ్యాపకులకు ఎంఇఒకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం శౌరమ్మ, పి.లూర్దుమేరి, పి.రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలకు రూ.68.70 లక్షలు

ప్రజాశక్తి - రెంటచింతల

మాచర్ల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో మరమ్మతులతో పాటు కంప్యూటర్ గదులు నిర్మాణానికి రూ.68.70 లక్షలు విడుదలైనట్లు సమగ్ర శిక్ష సైట్ ఇంజినీర్ బి.రాజు తెలిపారు. బుధవారం మండలంలోని మిట్టగుడిపాడు కేజీబీవీలో మరమ్మతులు చేయాల్సిన గదులను ఆయన పరిశీలించారు. మిట్టగుడిపాడుకు రూ.5.30 లక్షలు మాచర్ల కేజీబీవీకి రూ.3.30 లక్షలు వెల్దుర్తిలోని కేజీబీవీకి రూ.60.10 లక్షలు విడుదలైనట్లు చెప్పారు. ఇక్కడ లైబ్రరీ, కంప్యూటర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ల్యాబ్స్ నిర్మించాల్సి ఉందన్నారు.

టెయిల్‌పాండ్ జీఎంగా ఎం.శ్రీనివాస్

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు జనరల్ మేనేజర్‌గా ఎం శ్రీనివాసులు నియమిస్తూ ఏపీ జెన్కో ఎండి కెవిఎన్ చక్రధర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఈయన విజయవాడ విటిపిఎస్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. 2025 మార్చి 31 కల్లా 78 ఎంయుల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉండగా ఇప్పటికే రెండు యూనిట్లు ద్వారా మంగళవారం రాత్రి వరకు 86.475 ఎంయుల విద్యుత్‌ను తయారుచేసి లక్ష్యాన్ని అధికమించినట్లు ఎస్ఇ కె.వెంకటరమణ తెలిపారు.

రహదారి మరమ్మతులకు మరో రూ.60 లక్షలు

ప్రజాశక్తి - రెంటచింతల : మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న రహదారి మరమ్మతులకు అదనంగా రూ.60 లక్షలు విడుదలైనట్లు ఆర్ అండ్ బి డిఇ రమణయ్య తెలిపారు. మంచికల్లు రహదారిని ఆయన బుధవారం పరిశీలించారు. రూ.40 లక్షలతో జరుగుతున్న మంచికల్లు రహదారికి అదనంగా మరో రూ.15 లక్షలు, రెంటచింతల నుంచి రెంటాలకు రూ.15 లక్షలు, రెంటచింతల నుంచి గోలి మీదుగా జెట్టిపాలెం బైపాస్ రోడ్డు వరకు రూ.15 లక్షలు, సత్రశాల రహదారికి రూ.15 లక్షలు, మొత్తంగా రూ.1.78 కోట్లను రాష్ట్ర విపత్తుల నిర్వహణ నిధి నుంచి మంజూరు చేశారని తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ప్రజాశక్తి - మాచర్ల : పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు చెప్పారు. బుధవారం ఉదయం 8వ వార్డులో పర్యంటించిన ఆయన మాట్లాడుతూ వార్డుల్లో రహదారులు, నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎం.శ్రీనివాసరావు, నాయకులు జి.కోటిరెడ్డి, సిహెచ్.రాజారత్నం పాల్గొన్నారు.

వేధిస్తున్న సెక్రెటరీపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ : గ్రామ సచివాలయ సర్వేయర్ కేసనబోయిన ఏసురాజును వేధింపులకు గురిచేస్తున్న తాళ్లపల్లి పంచాయతీ సెక్రటరీపై తగిన చర్యలు తీసుకోవాలని యాదవ్ ఉత్తాన్ సమితి భారత్ జిల్లా అధ్యక్షులు మున్నా అశోక్ సింహ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక యాదవ సంఘ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏసురాజును కులం పేరుతో సెక్రెటరీ దూషిస్తున్నారని, ఒక ఉద్యోగిని పైనా గతంలో అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. బీసీల కోసం ప్రత్యేక చట్టం తెస్తామని పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీని వీలైనంత త్వరగా అమలు చేయాలన్నారు.

రైతుసేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

ప్రజాశక్తి - నకరికల్లు

రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.మురళి తెలిపారు. మండలంలోని నరసింగపాడులో వరి కోతకు సిద్ధమైన పొలాలను ఆయన బుధవారం పరిశీలించారు. తుపాను నేపథ్యంలో కోతకు సిద్ధంగా ఉన్న పొలాల్లో మిషన్ ద్వారా కోయించాలని సూచించారు. ప్రస్తుత మార్కెట్లో ధాన్యం ధరలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో 'ఎ'గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాళ్ రూ.2320 మద్దతు ధరకు, బస్తా అయితే రూ.1740కు కొటారని చెప్పారు. సాధారణ రకమైతే క్వింటాళ్ రూ.2300, బస్తా రూ.1725కు కొటారన్నారు. ఖరీఫ్‌లో పంట వివరాలను ఇకేవైసి పూర్తి చేసిన రైతులు పంట అమ్ముకోవాలనంటే రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంద్రించి నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారావు, ఏవో దేవదాసు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎమ్‌డి జాన్ అహ్మద్, ఎస్‌కె సుభాని, వై.ప్రభాకర్, జిడిసిఎంఎస్ సిబ్బంది, మౌలాలి పాల్గొన్నారుల

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం ఇక్కుర్తి, రొంపిచర్ల మండల కేంద్రంలో బుధవారం పొలం పిలుస్తోందని కార్యక్రమం నిర్వహించగా ఆయా గ్రామాల్లోని వరి, మొక్కజొన్న, శనగ, మిరప పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నగేష్, జిల్లా వనరుల కేంద్రం డిడిఎ ఎం.శివకుమారి పరిశీలించారు. మొక్కజొన్నలో నత్రజని, భాస్వరం లోపాలను గుర్తించి తగు నివారణ చర్యలు గురించి వివరించారు. మొక్కజొన్నలో నత్రజని లోప నివారణకు 230 కిలోల నత్రజని, 69 కిలోల భాస్వరం, 60 కిలోల, పొటాష్ పంట కాలం మొత్తానికి సరిపోతుందని అన్నారు. కలుపు నివారణ చర్యలు గురించి వివరించారు. రైతులు ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. ఇక్కుర్తిలో వరిలో అగ్గితెగులు గుర్తించి లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు. ఎడిఎ పి.మస్తానమ్మ, నరసరావుపేట, రొంపిచర్ల మండల వ్యవసాయ అధికారులు వి.నరేంద్రబాబు, పి.శివలలిత, సిబ్బంది పాల్గొన్నారు.

పొలాల్లో రైతులతో మాట్లాడుతున్న అధికారులు, శాస్త్రవేత్తలు

మాజీ సైనిక కుటుంబాల సంక్షేమం కోసం విరాళాలివ్వండి

పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు విజ్ఞప్తి - సాయుధ దళాల పతాక దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశ రక్షణలో సాయుధ బలగాల పాత్ర కీలకమని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. వచ్చే నెల 7 వ తేదీ జరగనున్న సాయుధ దళాల పతాక దినోత్సవం వాల్ పోస్టర్లను కలెక్టర్ నరసరావుపేటలోని తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి నేటి వరకు సాయుధ దళాలు దేశం లోపల, వెలుపల ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని వీరోచితమైన సేవలు అందిస్తున్నాయని, దేశ రక్షణ కోసం ఎంతగానో శ్రమిస్తున్నాయని చెప్పారు. దేశ రక్షణలో అశువులు బాసిన వీర జవానులు, వారిపై ఆధారపడిన వారి సంక్షేమం కోసం మాజీ సైనికులు, మాజీ సైనిక వితంతువుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా ప్రజలు, వ్యాపారస్తులు, పారిశ్రమికవేత్తలు విరివిగా విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విరాళం అందజేసి పోస్టర్, కార్ ఫ్లాగ్స్‌ను, పతాక స్టిక్కర్స్‌ను ఆవిష్కరించారు. విరాళాలను డైరెక్టర్, సైనిక సంక్షేమ శాఖ, మొఘల్రాజపురం, విజయవాడ-520 010 వారికి ఆన్ లైన్ ద్వారా, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, యం.జి. రోడ్, గవర్నర్ పేట, 2 (16857) 2 30. 33881128795, IFSC Code: SBIN0016857, MICR No.520002046 ద్వారా గానీ, లేదా Director, Sainik W elfare, విజయవాడ పేరు మీద చెక్కు ద్వారా జిల్లా సైనిక సంక్షేమాధికారి, హిందూ కాలేజీ ఎదరు, గుంటూరు, గుంటూరుకు గానీ పంపాలని కోరారు.

నిరుపేదలైనా చదువుతో ఉన్నత శిఖరాలకు..

డబ్బు అవసరమే అయినా పేరు ప్రతిష్టలు కర్తవ్యంగా ఉండాలి : జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

డిగ్రీల కంటే కూడా జీవితంలో విజయం సాధించడం ముఖ్యమని, ఆ విజయాలూ ఉన్నతంగా ఉండాలని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. డబ్బు సంపాదన అవసరమే అయినా మంచి పేరుప్రతిష్టలు తెచ్చుకోవడం కర్తవ్యంగా భావించాలని సూచించారు. స్థానిక విశ్వసాయి జూనియర్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల 7వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మనాయుడు కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరై వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ ఇక్కడ చదివిన వారు పోటీ పరీక్షల్లో, ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించి తక్కువ కాలంలోని మంచిపేరు తీసుకొచ్చారన్నారు. ట్రిపుల్ ఐటీ, ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. తక్కువఫీజుతో మధ్య తరగతి, పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అబ్దుల్ కలాం, అంబేద్కర్ లాంటి మహానుభావులు నిరుపేద కుటుంబాల నుంచే వచ్చినా చదువుతోనే ఉన్నతశిఖరాలకు ఎదిగారని గుర్తుచేశారు. జాషువా లాంటివారు ఈ గడ్డపై పుట్టారన్నారు. తనలా డిగ్రీ ఫెయిలైనా పర్వాలేదుగాని జీవితంలో విజయం సాధించడం ముఖ్యమని చెప్పారు. అందరూ ఉన్నతస్థాయికి ఎదిగి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలన్నారు. శివశక్తి అంజన్ ఫౌండేషన్ ద్వారా వినుకొండలో ఏడాదికి ఒకసారి విద్యార్థుల కోసం పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమం, లీడర్‌షిప్ శిక్షణ నిర్వహిస్తామని ప్రకటించారు.

విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేస్తున్న జీవీ ఆంజనేయులు, మల్లికార్జునరావు

తాళ్లూరు సొసైటీలో లావాదేవీలను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని తాళ్లూరు సొసైటీ (పరస, తాళ్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్)లో వెంటనే లావాదేవీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పెదకూరపాడు అభివృద్ధి వేదిక కన్వీనర్ దర్శి శేషారావు కోరారు. ఈ మేరకు తహశీల్దార్ డానియేలుకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. సొసైటీని 2017 ఏప్రిల్ ఒకటి నుంచి ఆడిట్ చేయించలేదని ఆదాయపు పన్ను శాఖ నవంబర్ 7వ తేదీన లావాదేవీలు జరగకుండా స్తంభింపచేసిందని చెప్పారు. దీనివల్ల రైతులకు సొసైటీ ద్వారా రుణాలు అందడం లేదని, వ్యవసాయ సీజన్లో 20 రోజుల నుండి సొసైటీని మూసేయడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ప్రతినిధులు ఎం.మస్తాన్‌రావు, ఎం.నరసింహారావు, బి.శివకోటేశ్వరరావు, షేక్ ముస్తఫా, కె.సుధాకర్, ఎన్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

30న వికలాంగ క్రికెటర్ల ఎంపిక పోటీలు

ప్రజాశక్తి - అమరావతి

విశాఖపట్నంలోని జింక్ స్టేడియంలో వచ్చేనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకూ జరిగే దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లా తరుపున పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వికలాంగులు పేర్లు నమోదు చేసుకోవాలని దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి నందం సాయి కోరారు. ఈనెల 30న గుంటూరు గోరంట్ల దగ్గరున్న ఆల్ క్రికెట్ అకాడమీలో ఎంపికలు ఉంటాయని, పాల్గొనదలచిన వారు 8297710405 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

15 మందికి సిఎం సహాయనిధి చెక్కులు

ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని 15 మందికి సిఎం సహాయ నిధి కింద రూ.21 లక్షల 97 వేల 499 మంజూరవగా చెక్కులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తన క్యాంపు కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కొల్లిపర మండలంలో కళ్లంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల

దళారులకు ధాన్యన్ని అమ్ముకోవద్దు : మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి - కొల్లిపర : రైతుల నుంచి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం కొల్లిపర మండలంలోని మున్నంగి వల్లభాపురం గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం పరిధిలోని కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని తెలిపారు. అధికారులు రైతులు వద్దకే వెళ్లి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వానికి ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు జమవుతాయని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. ధాన్యం తేమశాతం ప్రభుత్వము 17 శాతంగా నిర్ణయించారని, కానీ 23శాతం ఉంటే క్వింటాల్‌కు కేజీ చొప్పున తీసివేసి కొనుగోలు చేస్తామని రైతులకు తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన లారీలకు జిపిఎస్ లేకుండానే మిల్లర్లకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ సివిల్ సప్లై డిఎం లక్ష్మి తాసిల్దార్ జి సిద్ధార్ధటిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ధర, దిగుబడి తగ్గి ఎకరాకు రూ.20 వేలు నష్టం

ధాన్యం ఉచిత రవాణాకు క్లస్టర్‌కు ఒక లారీ, రెండు జిపిఎస్ మిషన్లు ఏర్పాటు చేయాలి - ప్రభుత్వానికి ఏపి రైతు సంఘం డిమాండ్

మాట్లాడుతున్న సాంబిరెడ్డి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పంట దిగుబడితో పాటు ధాన్యం ధర తగ్గిపోవడంతో ఎకరానికి రూ. 20 వేలు రైతులు నష్ట పోతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మలకా శివ సాంబిరెడ్డి అన్నారు. బుధవారం గాంధీ ఇర్విన్ పార్క్ వద్ద రైతు ప్రజా సంఘాల నాయకులతో కలసి ఆయన విలేఖరులతో మాట్లాడారు. గత ఏడాది 40 నుంచి 45 బస్తాలు దిగుబడి వచ్చిందని, ఈ సంవత్సరం 25 నుండి 35 బస్తాల దిగుబడి వస్తుందన్న నమ్మకం లేదని వాపోయారు. గతంలో 75 కిలోలు వడ్ల బస్తా రూ. 1700 నుండి రూ. 19 వేలకు కొనుగోలు చేసిన మిల్లర్లు ఈ సంవత్సరం రూ. 1370 నుంచి రూ. 1430 మించి కొనుగోలు చేయకపోవడం కారణంగా రైతులు ఒక్కో ఎకరానికి రూ. 20 వేలకు పైగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెనాలి నుంచి కాకుమానుకు ధాన్యం తోలాలంటే లారీకి రూ. 10 నుండి రూ 12 వేలు కిరాయి అడుగుతున్నారన్నారు. ఉచిత రవాణాకు క్లస్టరుకు కనీసం ఒక లారీనైనా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 3 వేలు పెట్టి జిపిఎస్ మిషన్లు కొనాలంటే రైతు, కౌలు రైతులకు భారంగా ఉందన్నారు. క్లస్టర్‌కు రెండు మిషన్లు చొప్పున ఉచితంగా ఇవ్వాలని ఆయన తెలిపారు. రవాణా సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవా లన్నారు. దుగ్గిరాల మండలం రైతు సంఘం కార్యదర్శి ఎం యోగేశ్వరరావు మాట్లాడుతూ మెయిన్ కెనాల్ సిపేజి కారణంగా దుగ్గిరాలలో 500 ఎకరాల్లో నీరు నిలిచిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. కార్యక్రమంలో వెలగా ఆదినారాయణ, గద్దె వెంకట్రావు, ములకా శివకుమారి, ఎన్ రాజ్యలక్ష్మి, వై ఈశ్వరి, చంద్రకళ, చల్లాపల్లి కిన్నెర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు పాల్గొన్నారు.

విలేకరిపై మాజీ రౌడిషీటర్ దాడి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సమాచారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పత్రిక విలేఖరిపై దాడి చేసిన ఘటన తెనాలిలో చోటుచేసుకుంది. ఘటనకు పాల్పడిన మాజి రౌడీషీటర్ పొన్నెకంటి రమేష్ పై తెనాలి వన్ టౌన్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. కొలకలూరు గ్రామానికి చెందిన విలేఖరి నూతక్కి అచ్యుతాచారి సమాచారం నిమిత్తం మంగళవారం కొత్తపేటలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. పని ముగించుకుని బయటకు వస్తున్న క్రమంలో అప్పటికే వేచివున్న రౌడి షీటర్ రమేష్ అచ్యుతాచారిపై దాడికి పాల్పడ్డాడు. తెనాలి జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతూ అచ్యుతాచారి పిర్యాదు చేయగా రమేష్ పై కేసు నమోదుచేసినట్లు పోలీసులు వెల్లడించారు.

మున్సిపల్ హైస్కూల్‌కు ఎస్‌బిఐ వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో గల మున్సిపల్ హైస్కూల్‌కు ఎస్‌బిఐ మంగళగిరి శాఖ వారు రూ.5 లక్షల విలువైన వసువులను బహుకరించారు. రెండు కంప్యూటర్లు, 41 బెంచీలు, 50 కుర్చీలు, కంప్యూటర్ టేబుల్స్, ప్రింటర్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ కష్ణకుమార్, రీజినల్ మేనేజర్ జి సత్యస్వరూపి, ప్రభు, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ పి మాధవి, వైస్ చైర్మన్ సిహెచ్ కోటేశ్వరమ్మ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పునకు చట్టబద్ధత కల్పించాలి

మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ నాయకులు

ప్రజాశక్తి-మంగళగిరి

ఎస్సీ వర్గీకరణకు రాజకీయ రంగు పులమద్దుఅని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి చిలువూరు నాగరాజు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల పాటు పోరాడిన ఎస్సీ వర్గీకరణ న్యాయ బద్ధమైన అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాదిగ, మాల సోదరులు స్వాగతించి అములయ్యేలా కృషి చేయాలని ఆయన కోరారు. అణగారిన పేద ప్రజలకు సామాజికంగా న్యాయపరంగా తగిన న్యాయం జరిగేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించారని ఆయన ఆశయాలను మాదిగలు, మాలలు ఆచరించి ముందుకు వెళ్లాలని నాగరాజు సూచించారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్నాయి అని తెలుగు ఉభయ రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు చట్టబద్ధత కల్పించి అమలు చేసేందుకు సోదర భావంతో మాలలు మాదిగలు ఐక్యంగా కృషి చేయాలన్నారు. మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎమ్మెల్యే నవీన్ మాదిగ, ఎరుకల హక్కుల పోరాట సమితి గుంటూరు జిల్లా నాయకులు కట్టా నాగరాజు, నియోజకవర్గ నాయకులు మందపాటి అజయ్ మాదిగ, మాదిగ విద్యార్థి సమైక్య నాయకులు దూరు వంశీ మాదిగ పాల్గొన్నారు.

భజన బృందాలకు ఘన సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివ భక్త బృందం ఆధ్వర్యంలో జరిగిన శివనామ అర్థ ఏకాహంలో పాల్గొని భజన నిర్వహించిన భజన బృందాల ప్రతినిధులను మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, శ్రీమతి అనిత దంపతులు, భక్త బృందం బుధవారం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బోగి కోటేశ్వరరావు, పురోహితులు టి శ్యామసుందర్ శాస్త్రి, భక్త బృందం ప్రతినిధులు వంకం నాగమయ్య, ఫణిదపు వీర రాఘవయ్య, సీతారామయ్య, గొట్టిముక్కల శ్రీరామ్మూర్తి, వరదయ్య, వేణుగోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సిఎం సహానిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ స్థానిక నాయకుల ద్వారా సోమవారం అందజేయించారు. టీడీపీ నాయకులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. గండాలయ్యపేటకు చెందిన కోట మహేష్‌కు రూ. 80,000, మంగళగిరి పట్టణంకు చెందిన మహమ్మద్ ఇబ్రహీంకు రూ. 26,626, 18వ వార్డుకు చెందిన టిప్పబత్తుని చిన్ని కృష్ణకు రూ. 46,500, వీవర్స్ కాలనీకి చెందిన చింతలపూడి లక్ష్మికి రూ. 28,800, షరాఫ్ బజార్‌కు చెందిన అవ్వారు సాంబశివ రావుకు రూ.48,541 అందజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 12వ వార్డు అధ్యక్షులు మల్లెల కళ్యాణ్ చక్రవర్తి, 3వ వార్డు అధ్యక్షులు యుద్ధం అప్పారావు, 11వ వార్డు అధ్యక్షులు కారంపూడి శివరామకృష్ణ, మంగళగిరి పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు పేరం ఏడుకొండలు, జంజనం శ్రీనివాసరావు, దామర్ల పద్మజ, కారంపూడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సంగం డెయిరీలో జడ్‌పి విద్యార్థుల ఫీల్డ్‌ట్రిప్

ప్రజాశక్తి -చేబ్రోలు

ఒకేషనల్, ఎలక్ట్రానిక్స్ ఒకరోజు శిక్షణలో భాగంగా నారాకోడూరు జిల్లాపరిషత్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులు 180 మంది సంగండెయిరీని మంగళవారం సందర్శించారు. డెయిరీలో పాలు, పాల పదార్థాల తయారీకి సంబంధించిన టెక్నాలజీ విద్యార్థులకు అవగా హన కలిగించడానికి డెయిరీలో ఒక్కరోజు ఫీల్డ్‌ట్రిప్ నిర్వహించా మని ప్రధాన ఉపాధ్యాయులు ఎం ఏడు కొండలు తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన ఈ శిక్షణ లార్డ్ స్కిల్ యాజమాన్యం సహకారంతో విజయవంతం చేశామన్నారు. కార్యక్రమంలో ఏ దుర్గాబాయి , కోటి పద్మ, సిహెచ్ నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, రవీంద్ర బాబు పాల్గొన్నారు.

కాల్వలపై నిర్మాణాల తొలగింపు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పారిశుధ్య పనులకు ఆటంకం కలుగజేస్తున్న వ్యాపారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని తెనాలి మున్సిపల్ ఛైర్పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. బుధవారం స్థానిక

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్ రాధిక

28వ వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించి శానిటేషన్ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తమ దుకాణాల రాకపోకలకు మార్గాలను ఏర్పరుచుకుని కాల్వలపై నిర్మించిన ఆక్రమణలను దగ్గరుండి తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యాపారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాల కారణంగా కాల్వల్లో చెత్త, చెదారాలు బయటకు తొలగించడం కష్టతరమౌతుందని మండిపడ్డారు. కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ యాతటి అనిల్, మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ విఎం లక్ష్మీపతి, అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్ కుమార్, మున్సిపల్ వైద్యాధికారి కె హెలెన్ నిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు న్యాయంగా రావలసిన నష్టపరిహారం ఇచ్చేంతవరకు ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ భూములు వదిలే ప్రసక్తే లేదని కార్మికులు తేల్చి చెప్పారు. కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 32 రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వేముల దుర్గారావు మాట్లాడుతూ కార్మికులందరూ ఏకతాటిపై నిలబడి తమ హక్కులు సాధించుకుందామని ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ, ఈ నరసింహారావు, జి అన్నమ్మ, గురవయ్య, సామ్రాజ్యం, ఎం ఆశీర్వాదం, ఇశ్రాయేలు, నవనీతం తదితరులు పాల్గొన్నారు.

ఆకు ముడత నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

వట్టిచెరుకూరులో రైతులకు ఆకు ముడత నివారణ పై బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు కల్పించారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం లో భాగంగా వరి రైతులకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో విద్యార్థినిలు ముస్కన్ కుమారి, గాయత్రి, సాహితీ, హ్యాపి సహజ , బృంద, గీత భావని రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జంగాల పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తాడేపల్లి, తాడేపల్లి రూరల్

టిడిపి సీనియర్ నాయకులు, మారుతిఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు పుట్టినరోజు వేడుకలు బుధవారం నియోజక ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఉండవల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాలకు, విద్యార్థులకు అవసరమైన 56 కుర్చీలు, నోటుపుస్తకాలు, పెన్నులు అందజేశారు. గుండిమెడ ప్రభుత్వ పాఠశాలకు టిడిపి నాయకులు చొప్పర బుల్లిబాబు కుక్కర్, మూడు కుర్చీలను అందచేశారు. ఉండవల్లి దళిత వాడలోని చర్చిలో కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉండవల్లి సెంటర్లో 38 మంది రిక్షా కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ మాట్లాడుతూ బొకేలు, సేలవులు కంటే ప్రజా ఉపయోగాలు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతకుమారి, లింగం శెట్టి అసోసియేట్స్ అధినేత లింగం శెట్టి కిషోర్, ఎస్ బుచ్చిబాబు, జి బసి విరెడ్డి, డి కష్ణ, లీలా కష్ణ తదితరులు పాల్గొన్నారు.గుండిమెడ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ నియోజక వర్గ కార్యదర్శి డావులూరి శ్రీనివాసరావు, మలినేడి వెంకటపతి రావు, కాసరనేని మోహన్ రావు, పామర్తి కోటేశ్వర రావు, అడపా ప్రసాద్, అంకాలు, తదితరులు పాల్గొన్నారు.

గుండి మెడ పాఠశాలకు కుక్కర్ అందచేస్తున్న బుల్లిబాబు

వెయిట్‌లిఫ్టింగ్‌లో వర్సిటీ క్రీడాకారిణికి బంగారు పతకం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న సౌత్ - వెస్ట్ జోన్ అంతర విశ్వ విద్యాలయాల మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రెండవ రోజు జరిగిన పోటీల వివరాలను పోటీల నిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్ వెల్లడించారు. 76 కేజీల విభాగంలో మొత్తం 205 కేజీలు బరువు ఎత్తిన యూనివర్సిటీ విద్యార్థిని రేణుక బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే 71 కేజీల విభాగంలో ఆంధ్ర యూనివర్సిటీ క్రీడాకారిణి సనపత్తి పల్లవి బంగారు పతకాన్ని, ఏఎన్యూ విద్యార్థిని బి. నాని వెండి పతకాన్ని, మంగళూరు యూనివర్సిటీ క్రీడాకారిణి ఎం. తనుషా కాంస్య పతకాన్ని పొందారు. 64 కేజీల విభాగంలో భారతీ విద్యాపీట్ యూనివర్సిటీకి చెందిన కామ్ బ్లీ హిమాలి నగేష్ బంగారు పతకాన్ని, శివాజీ యూనివర్సిటీ క్రీడాకారిణి మోహితే భూమిక రాజేంద్ర వెండి పతకాన్ని, అన్నామలై యూనివర్సిటీ నుంచి కౌశికల్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. 59 కేజీల విభాగంలో భారతీ విద్యాపీట్ యూనివర్సిటీకి చెందిన క్రీడాకారిని సాక్షి రమాలే బంగారు పతకాన్నికైవసం చేసుకోగా, భారతీయార్ యూనివర్సిటీ క్రీడాకారిణి కనికశ్రీ వి.ఆర్ వెండి పతకాన్ని, జేఎన్టీయూ కాకినాడ క్రీడాకారిణి కందుకూరి హైమావతి కాంస్య పతకాన్ని సాధించినట్లు పాల్ కుమార్ వివరించారు. పోటీలను యూనివర్సిటీ వీసీ, పోటీల నిర్వాహక కమిటీ ఛైర్మన్ ఆచార్య కే. గంగాధర రావు, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం పరిశీలించారు. పతకాలు పొందిన క్రీడాకారులను అభినందించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రేపు కొమ్మారెడ్డి కేశవరెడ్డి సాహితీ పురస్కార ఉత్సవం

ప్రముఖ రచయిత్రి ఓల్గాకు పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) సీనియర్ నాయకులు, ఐక్యఉపాధ్యాయ పత్రిక మాజీ ప్రధాన సంపాదకులు, అనువాదకులు, సాహితీవేత్త కొమ్మారెడ్డి కేశవరెడ్డి సాహితీ పురస్కార కార్యక్రమం నవంబర్ 29న సాయంత్రం 5 గంటలకు బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, యం.కళాధర్ తెలియజేశారు. బుధవారం యుటిఎఫ్ కార్యాలయంలో పురస్కార ఉత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచురణలు కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రముఖ నవలా కథా రచయిత్రి ఓల్గాకు కేశవరెడ్డి పురస్కారం అందచేయనున్నట్లు తెలిపారు. పురస్కార కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సాహిత్య విమర్శకులు పాపినేని శివశంకర్ పాల్గొంటారని తెలియజేశారు. ఉపాధ్యాయులు, సాహితి ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో యుటిఎఫ్ సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, వై.నాగమణి, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎండి.షకీలా బేగం, కె.రంగారావు, బి.ప్రసాదు, కె.ప్రేమ్ కుమార్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

30 నుండి సైక్లింగ్ రాష్ట్రస్థాయి ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

ఎపి ఇంటర్ డిస్ట్రిక్ట్ సైక్లింగ్ రాష్ట్ర స్థాయి ఎంపికలు నవంబర్ 30, డిసెంబర్ 1వ తేదీన తుళ్లూరు మండలం, మందడంలోని గుడ్‌రోల్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి ఉన్న సైక్లింగ్ క్రీడాకారులు వారి సైక్లింగ్ పరికరాలతో సహా 30వ తేదీన ఉదయం 8 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపికైన వారు డిసెంబర్ 7-10వ తేదీ వరకూ ఒడిస్సాలోని పూరీలో జరిగే జాతీయ సైక్లింగ్ చాంపియన్‌షిప్‌కు రాష్ట్రం తరపున ఎంపికవుతారని తెలియజేశారు. ఇతర వివరాలకు సైక్లింగ్ కోచ్ వి.కనకారావు(9849379932), అథ్లెటిక్స్ కోచ్ ఎస్.శివారెడ్డి(9703092077) నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆహ్వానపత్రికలను ఆవిష్కరిస్తున్న వీసీ తదితరులు

7న విజ్ఞాన్ ఆన్‌లైన్ విద్య స్నాతకోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ లెర్నింగ్, ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ఎంసీఏ, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు డిసెంబర్ 7వ తేదీన రెండవ స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. బుధవారం వడ్లమూడిలోని యూనివర్సిటీలో వీసీ నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, డీన్లు స్నాతకోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ క్రిష్ణదేవరావ్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తమ యూనివర్సిటీ 858 మంది ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. స్నాతకోత్సవంలో విజ్ఞాన్స్ చైర్మన్, డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొంటారన్నారు.

తేమశాతం ఎక్కువున్నా కొనుగోలుకు చర్యలు

కాకుమాను మండలంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆకస్మిక తనిఖీలు - అధికారులతో కలసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -పెదనందిపాడు

బాలయోగి గురుకులపాఠశాలలో విద్యార్థినులతో క్యూలైన్‌లో జిల్లా కలెక్టర్

కాకుమాను మండలంలోని బి.కె.పాలెంలో నీటి గుంటలు (ఫార్మ్ పాండ్), కొల్లిమెర్ర గ్రామంలో నిర్మాణంలో వున్న సిసి రోడ్లను, పాండ్రపాడు గ్రామంలో అంగన్ వాడీ కేంద్రాన్ని, కాకుమానులోని బాలయోగి గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, తెనాలి సబ్- కలెక్టర్ సంజనా సింహాతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బికెపాలెంలో రైతు పొలంలో, కాకుమాను మండలంలో రెండు పంట కుంటకు శంకుస్థాపన చేశారు. పంటలకు కావాల్సిన నీటి కోసం వర్షం వచ్చినప్పుడు నీరు నిల్వ చేసుకొనటానికి, ఎండాకాలంలో పంటలకు ఈ పంట కుంట నీరు వాడుకోవచ్చన్నారు. కొల్లిమెర్లలో సిసిరోడ్లు పరిశీలించారు. సంక్రాంతి నాటికి సిసి రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కొల్లిమెర్ల వెళ్ళే దారిలో రోడ్డు ప్రక్కన ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతులు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు. 17 శాతం తేమ ఉంటే ధాన్యం సేకరణ కేంద్రాలు ద్వారా వెంటనే కొనుగోలు చేస్తామన్నారు. తుపాను వర్షం కారణంగా ప్రభుత్వం తేమ శాతం ఎక్కువగా వున్న కొనుగోలుకు సిద్ధపడుతున్నదని, తేమ శాతాన్ని పెంచే విషయం తెలియజేస్తామన్నారు. రైతులు నష్టానికి ధాన్యాన్ని అమ్ముకోవద్దని, ధాన్యం సేకరణ కేంద్రాల్లో రూ. 1740లకు కొనుగోలు చేస్తుందని, బయట తక్కువ ధరకు అమ్ముకోవద్దని తెలిపారు. కొల్లిమెర్ల మాజీ సర్పంచ్ రామ కోటేశ్వరరావు, కేవి పాలెం సర్పంచ్ లక్ష్మీ రవీంద్ర బాబు మాట్లాడుతూ గ్రామంలో తాగు నీటికి రెండు ట్యాంకులున్నా తాగునీరు ఉండడం లేదని, కాలువలకు నీళ్ళు వచ్చినప్పుడు చెరువుకు నింపుతున్నారని, కాలువలో నీరు లేనప్పుడు తాగునీరుకు మన్నవ, పాలెం, పుసులూరు ప్లాంట్‌ల నుండి కొనుగోలు చేసి తెచ్చుకోవాల్సి వస్తుందని ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు. పాండ్ర పాడులో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని విద్యార్థులతో బోర్డులలోని జంతువులు ,కూరగాయల బొమ్మలను చూపి వాటిని ఆంగ్లంలో పలకమని పిల్లలను కోరారు. పిల్లలకు ప్రతి నిత్యం వారికిఅర్థమయ్యే రీతిలో బోధించాలని అంగన్ వాడీ టీచర్ కు జిల్లా కలెక్టర్ సూచించారు. అంగన్ వాడీ కేంద్రం వద్ద ప్రభుత్వం సూచించిన విధంగా పోషణ్ వాటికలలో భాగంగా పెంచిన ఆకుకూరలను, మొక్కలను పరిశీలించారు. కాకుమాను మండలంలోని బాలయోగి గురుకు లపాఠశాల హాస్టల్‌లోని వంట గది, స్టోర్ రూము, ఆర్ఓ ప్లాంట్‌లను పరిశీలించారు. హాస్టల్‌లో 5నుండి 10వరకు 437మంది విద్యార్థులున్నారని పాఠశాల ప్రిన్సిపల్ పద్మజ రమ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నభోజనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వారితో కలసి రుచి చూసి భోజనంనాణ్యతపై సంతప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ కు పాఠశాలకు నీటి సరఫరా విషయమై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్‌ను కోరగా, ఉపాధి నిధులతో నిర్మించడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. అనంతరం కాకుమాను లోని తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లాకలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తనిఖీ చేశారు. కార్యక్రమంలో డ్వామా పిడి వి.శంకర్ , స్పెషల్ ఆఫీసర్ జగన్మోహన్ రావు, డ్వామా పిడివి.శంకర్, జెడ్‌పిటిసి షేక్ గుల్జార్ బేగమ్, తహశీల్దార్ వెంకటస్వామి, ఎంపిడిఓ కీర్తి, మండల స్థాయిఅధికారులు పాల్గొన్నారు.

పాండ్రుపాడు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కలెక్టర్

కార్యక్రమానికి హాజరైన ఎస్‌విఎస్ లక్ష్మీనారాయణతో అధ్యాపకులు

విజేతలతో ఎంఇఓలు, ప్రధానోపాధ్యాయులు

హిందూ ఫార్మసీలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలలో భాగంగా 7వ రోజున ఫార్మకాలజీ డిపార్టుమెంటు వారు ఆరోగ్యం గురించి ఆలోచించండి, ఫార్మసీ, ఫార్మసిస్ట్ గురించి తెలుసుకోండి అనే అంశంపై బృంద చర్చల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలుగు సాహితీ సమాఖ్య కార్యదర్శి ఎస్‌విఎస్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఫార్మసిస్టలు తాము రోగులకు సరఫరా చేసే మందుల డోసేజి, నిల్వ చేసే విధానం, ఆహార నియమాలు, ఇతర దుష్ప్ర భావాలు గురించి వివరంగా తెలియచేస్తూ గ్రూప్ డిస్కషన్స్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.ఈగ్రూప్ డిస్కషన్స్‌లో బి.ఫార్మసి, ఎం.ఫార్మసి, ఫార్మ.డి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్స్ స్కూల్స్‌కు సైన్స్ మేళా

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్రం సౌజన్యంతో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కలిగిన పాఠశాలలకు జిల్లా స్థాయి సైన్స్ మేళా 2024 స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న ఉర్దూ బాలుర హైస్కూల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సైన్స్ మేళాను డిసిఇబి సెక్రెటరీ ఎ.తిరుమలేష్, ఎంఇఓలు జ్యోతికిరణ్, ఉర్దూ డిఐ ఖాసిం, ప్రధానోపాధ్యాయులు వసుంధర, జిల్లా యూత్ ఆఫీసర్ కిరణ్మయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 30 పాఠశాలల నుంచి 70 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ సైన్స్ మేళాను జిల్లా సైన్సు అధికారి షేక్ గౌసుల్‌మీరా పర్యవేక్షించారు. రిసోర్స్ పర్సన్‌లుగా శివశంకరరావు, అప్పారావు, బాబురావు మల్లిఖార్జునరావు వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికేట్లు అందించారు. వ్యక్తిగత విభాగంలో ప్రథమ బహుమతి నారాకోడూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల, తతీయ బహుమతి నంబూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సాధించాయి. గ్రూపు విభాగంలో ప్రథమ బహుమతి మేడికొండూరు జెడ్పీ హైస్కూల్, ద్వితీయ బహుమతి రావెల జెడ్పీ హైస్కూల్, తతీయ బహుమతి శ్రీరామా ఉన్నత పాఠశాల మోతడక సాధించాయి.

టిటిడి బోర్డు సభ్యులు జానకిదేవి దంపతులకు అవ్వారు అభినందనలు

ప్రజాశక్తి మంగళగిరి

టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన శ్రీమతి తమ్మిశెట్టి జానకి దేవికి మంగళగిరిలో ఆమె నివాస గృహంలో బుధవారం టిడిపి అభిమాని అవ్వారు వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. శ్రీమతి జానకి దేవి, హరికృష్ణ దంపతులను అవ్వారు వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సత్కరించి బొకే అందజేశారు. జానకి దేవి టీటీడీ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు.

జానకిదేవి దంపతులను అభినందిస్తున్న అవ్వారు వెంకటేశ్వర్లు